క్లుప్తంగా

నేడు నీలగిరి మున్సిపల్ సాధారణ సమావేశం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల నివాళి



మనిమద్దెలో పవన్‌కుమార్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నకిరేకల్(శాలిగౌరారం) : శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన పవన్‌కుమార్ (15) వల్లాల మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజులుగా డెంగీతో బాధపడుతున్న పవన్‌కుమార్ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సత్యనారయణ, శ్రీనివాసులు శుక్రవారం మనిమద్దెలో పవన్‌కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న చిన్నస్వామి

చిట్యాల: మున్సిపల్ కార్మికురాలు జిట్ట నర్సమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారులు చిన్నస్వామి, దుర్గేష్ శుక్రవారం నార్కట్‌పల్లి పరిధిలోని ఆదరణ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అక్షర కిరణం ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోకల ముత్తయ్య, స్వప్న, జస్వీక పాల్గొన్నారు.

చైతన్యపురి కాలనీలో అయ్యప్ప పడిపూజ



పూజలో పాల్గొన్న గురుస్వాములు, భక్తులు

నల్లగొండ టౌన్: నీలగిరి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల చైతన్యపురి కాలనీలో శుక్రవారం అయ్యప్ప మహా పడిపూజను గురుస్వాములు విశ్వ ప్రసాద్, రాము, సత్యం, నాగు, గిరీష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో దాసోజు చంద్రశేఖర్, నాగలక్ష్మి, వర్షిత, ఆనంద్ సత్య, శ్రీనివాసాచారి శ్రీకాంత్, వరాహి భజన బందం యాదగిరి గౌడ్, డప్పు స్వామి, సంజీవ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



వేడుకలో పాల్గొన్న నాయకులు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పతాకాన్ని సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొడిగె సైదులు గౌడ్, జిల్లా యాదయ్య, కేతరాజు అంజయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్‌రెడ్డి, దుబ్బ విగ్నేశ్వర్, సీమ అంజయ్య, రత్నం లింగస్వామి, జిల్లా లింగస్వామి, శివ పాల్గొన్నారు.

నారాయణాద్రి రైలు ఆపాలని మంత్రికి వినతి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును రామన్నపేటలో ఆపాలని, డెమో రైలును రద్దు చేయకుండా రైల్వే అధికారులతో మాట్లాడాలని రామన్నపేటకు చెందిన పలువురు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును రామన్నపేట స్టేషన్‌లో ఆపితే హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో దామెర అంజయ్య, బండారపు కృష్ణ, రేవల్లి విజయ్‌కుమార్, మల్లేష్, శ్రీకాంత్, నారాయణ, పరశురాం తదితరులు ఉన్నారు.

పచ్చదనానికి అడుగులు..

- కేతేపల్లి మండలంలో 2.15 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం
- నర్సరీల్లో ముమ్మరంగా పనులు
- నిత్యం పర్యవేక్షిస్తున్న అధికారులు

కేతేపల్లి: పల్లెల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు హరితహారం పేరిట గ్రామాల్లో మొక్కలు నాటించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో ప్రతి గ్రామంలో వచ్చే ఏడాది మొక్కలు నాటేందుకు కసరత్తు చేస్తోంది. అవసరమైన మొక్కలను నర్సరీల్లో పెంచేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు.

2.13 లక్షల మొక్కల పెంపకం

కేతేపల్లి మండలంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.15 లక్షల మొక్కలు నాటాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికే వివిధ నర్సరీల్లో దాదాపు 2వేల వరకు గత సంవత్సరంలో పెంచిన మొక్కలు అందుబాటులో ఉండగా మిగతా 2.13 లక్షల మొక్కలను ప్రస్తుతం పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామ జనాభా ఆధారంగా ప్రతి నర్సరీలో 6వేల నుంచి 25 వేల



కేతేపల్లి నర్సరీలో సంచుల్లో మట్టి నింపి విత్తనాలు నాటుతున్న కూలీలు



వరుసగా పేర్చిన మట్టి సంచులు

మొక్కల చొప్పున పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 16గ్రామ పంచాయతీలు ఉండగా 15గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు వీలుగా ఉపాధిహామీ కూలీలతో పనులు ప్రారంభించారు. తుంగతుర్తి గ్రామంలో స్థల వివాదం కారణంగా ఇంకా పనులు ప్రారంభించలేదు. నర్సరీల్లో ప్రస్తుతం కూలీలు ఎర్ర మట్టిని జల్లెడతో శుద్ధి చేసి పాలిథిన్ సంచుల్లో నింపుతున్నారు. మట్టి నింపిన బ్యాగులను నర్సరీల్లో వరుసగా బెడ్‌ల రూపంలో పేరుస్తున్నారు. ఈ నెల చివరి నాటికి సంచుల్లో మట్టి నింపడం పూర్తి చేసి విత్తనాలు నాటే పనులు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. నర్సరీల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలదే కావడంతో కార్యదర్శుల పర్యవేక్షణలో వన సేవకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతిరోజు నర్సరీల్లోనే ఉంటూ చకచకా పనులు చేయిస్తున్నారు.

మునగ, కరివేపాకు మొక్కలకు ప్రాధాన్యం

గతంలో నర్సరీల్లో పూలు, పండ్ల మొక్కలతోపాటు నీడనిచ్చే మొక్కలు పెంచారు.ప్రస్తుతం కరివేపాకు, మునగ, బొప్పాయి, రేగు,గోరింటాకు, వెదురు, నేరేడు, శ్రీగంధం, రావి, మర్రి, చింత, నిమ్మ, గుల్మోర్, అడవిబాదం, పనస, మామిడి, తులసి, మందార, గులాబి, పనస, ఈత, ఖర్జూర మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలోని విద్యార్థులకు, మధ్యాహ్న భోజనం కోసం చేస్తున్న వంటల్లో కరివేపాకు, మునగకాయ తప్పనిసరిగా వినియోగిస్తున్నారు. కరివేపాకు, మునగకాయలు లభించక వంట ఏజెన్సీ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రస్తుతం అన్ని నర్సరీల్లో ఆయా మొక్కలు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి నర్సరీలో వంద మొక్కల చొప్పున ఈత, ఖర్జూరా, తాటి మొక్కలను పెంచాలని అధికారులు నిర్ణయించారు.

గ్రామాల వారీగా పెంచుతున్న మొక్కలు

కేతేపల్లి-25వేల మొక్కలు, భీమారం-20వేలు, ఇనుపాముల-19 వేలు, చెర్కుపల్లి, తుంగతుర్తి-17వేలు, కొప్పోలు-15వేలు, కొత్తపేట-13 వేలు, కొర్లపహాడ్-12 వేలు, కాసనగోడు-11 వేలు, బొప్పారం-9వేలు, ఉప్పలపహాడ్ కొండ కిందిగూడెం-8వేలు, చీకటిగూడెం-7 వేలు, బండపాలెం, ఇప్పలగూడెం-6వేల మొక్కల చొప్పున పెంచుతున్నారు.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం



వన మహోత్సవానికి 2.15 లక్షల మొక్కలను అందుబాటులో ఉంచాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఈ మేరకు 15 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకానికి ఏర్పాట్లు ముమ్మరం చేశాం. ప్రస్తుతం ప్లాస్టిక్ బ్యాగుల్లో మట్టి నింపే పనులు కొనసాగుతున్నాయి. నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ సిబ్బందికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

– సురేందర్, ఈజీఎస్ ఏపీఓ, కేతేపల్లి

రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. స్థానిక రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం నూతన భవన నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందాల పాపిరెడ్డి, కన్వీనర్‌గా వీరమల్ల రవీందర్, కో కన్వీనర్‌గా పోతుల వెంకటనారయణ, చీఫ్ అడ్వైజర్‌గా ముస్కు కృష్ణారెడ్డి, అడ్వైజర్లుగా బాదిని లింగయ్య, మిట్లా లక్ష్మారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా వంటల రామలింగయ్య, కందుల సోమయ్య, కార్యవర్గ సభ్యులుగా కనుకుల భిక్షంరెడ్డి, కప్పల అంజయ్య, రాములు.శివకోటి అంజనేయులును ఎనుకున్నారు. అనంతరం నిర్వహించిన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రిటైర్డు ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి అండగా ఉంటానన్నారు. ఆ సంఘం అధ్యక్షుడు వంట రామలింగయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ ఫైనాన్స్ కమిటీ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మార్కెట్ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, గాజుల సుకన్య, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాదిని లింగయ్య, కందుల సోమయ్య పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో మమేకం కావాలి



నార్కట్‌పల్లి : రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ



పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నకిరేకల్(శాలిగౌరారం) : పోలీసులు ప్రజలతో మమేకమై శాంతి భద్రతలను పరిరక్షించాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఆదేశించారు. శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.కేసులను త్వరతగతిన పరిష్కరించాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఆయన వెంట శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నార్కట్‌పల్లి : పోలీస్ సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, కేసుల సంఖ్య తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ ఆంజనేయులు, రాములు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలని సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిజాయితీగా ప్రజలకు అనునిత్యం సేవలందించే సీపీఎం శ్రేణులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హన్మంత్, సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, ఉపేందర్, ఎండీ రశీద్, వేముల సైదులు, తొల్పునూరి శ్రీనివాస్, నాగేష్, పులి భిక్షం, మునుకుంట్ల లెనిన్, వెంకటేశ్వర్లు, నాగటి అంజయ్య, నోముల రమేష్, కూనూరు మల్లేశం, ప్రసాద్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట మాజీ ప్రధాని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నల్లగొండ టౌన్: ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి సమగ్ర శిక్షా ఉద్యోగులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వంతో చర్చించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. దీక్షకు టీఎస్టీఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి శేఖర్‌రెడ్డి, రాజు, ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి, ఎడ్ల సైదులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు క్రాంతికుమార్, మొల్గురి కృష్ణ, బొమ్మాగాని రాజు, సావిత్రి, పాండు నాయక్, రహీం, నాగయ్య, వెంకటేశ్వర్లు, లలిత రమేష్ కుమార్, కొండయ్య, నిరంజన్, లింగయ్య, యాదగిరి, నీలాంబరి, వసంత, గుమ్మల మంజుల, కొండ చంద్రశేఖర్, పుష్పలత, చెందపాక నాగరాజు, రవి, సాయిలు, పరమేష్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నల్లగొండ రూరల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సమ్మెకు కేవీపీఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగార్జున మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రవీంద్రకుమార్, ఎల్లేష్, అనిల్, రేణుక, నాగమణి, సైదులు, లింగమ్మ, కళావతి, నర్సింహ పాల్గొన్నారు.

చిట్యాల: గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాలలో పంచాయతీ కార్మికులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రత్యేక బడ్జెట్ ద్వారా కార్మికులకు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అర్రూరి శ్రీను, మహంకాళి బాలమ్మ, వలిగొండ లింగయ్య, సిరిపంగి యాదయ్య, నందిపాటి గణేష్, మేడి వసంత, మహంకాళి సత్తెమ్మ, గ్గురం లింగస్వామి, బొడ్డుపల్లి నర్సింహ, సువర్ణ, శంకరయ్య, నర్సింహ, యాదయ్య, లింగమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తిప్పర్తి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు కంచర్ల జానయ్య, మైనం మల్లయ్య, సైదులు, భిక్షం, చంద్రయ్య, సామేలు, యాదయ్య, నర్సింహ, అంజమ్మ, కల్పన, సౌందర్య పాల్గొన్నారు.

మర్రిగూడ: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నీలకంఠం రాములు, సల్వోజు రామలింగాచారి, ఊరుపక్క లింగయ్య, పోలెపల్లి రాములు, నల్లవెల్లి యాదయ్య, నక్క నరసింహ, మైలారం నరసింహ, రమావత్ రాజు, సాయి, లచ్చయ్య, శ్రీను, మహేష్, అంజమ్మ, పద్మ, గ్యారదుర్గమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మునుగోడు: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాని కోరారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. అంతకు ముందు మాజీ ప్రధాని చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎర్రగొని లింగయ్య, నందిపాటి జలేందర్, పెద్దమ్మ, లింగయ్య, మోహన్, నర్సింహ్మా, లక్ష్మయ్య, సత్యనారయణ, ధశరథ, విజయ్, అండాలు, ఎర్ర అరుణ, లలిత పాల్గొన్నారు.



తిప్పర్తి : సమ్మెలో మాట్లాడుతున్న గణేష్



చిట్యాల : నిరసన తెలుపుతున్న కార్మికులు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త



నల్లగొండ జిల్లా కోర్టులో నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు



నకిరేకల్: చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని, ఆయన మరణం దేశానికి తీరని లోటని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని ప్రధాన కూడలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా టీపీసీసీ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో కూడా మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, గాజుల సుకన్య, ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్, గార్లపాటి రవీందర్ రెడ్డి, మామిడికాయల నాగయ్య, వటిపాక యాదగిరి, చనగోని రాజశేఖర్, నక్షత్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మృతి దేశానికి తీరని లోటు

నల్లగొండ: భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుర్కంటి సత్తిరెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, అంతటి నర్సింహగౌడ్, మారగోని యాదయ్య, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్, గోలి శంకరయ్య, కూరాకుల సురేష్, చింతకింది వెంకటేష్, గోలి భిక్షమయ్య, గోలి మహేష్, మంకాల నరేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి: భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటం వద్ద ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎ.మహేందర్‌రెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, చింతా ఆంద్రయ్య, బయ్య ముత్తయ్య, కోట పుల్లయ్య, ఎస్.మంగమ్మ, మట్టి సాల్మన్, డి. నాగేశ్వరావు, బి.రవి, డి.సందీప్, జటంగి రాంచంద్రయ్య, ఎ.వెంకట్‌గౌడ్, సతీష్, శౌరి పాల్గొన్నారు.

మర్రిగూడ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రాపటానికి శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మన్మోహన్‌సింగ్ మృతి భారతదేశానికి తీరనిలోటన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాందాసు శ్రీనివాస్, పాల్వాయి అనిల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నూన్సావత్ సక్కుభాయ్, బిచ్యానాయక్, ఐతగోని ఆంజనేయులు, నాయకులు మాదగోని శ్రీనివాస్, సిరపంగి శ్రీనివాస్, బేత వెంకటేష్, పగడాల లింగయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో ఆయన చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకర బోయిన నర్సింహ, మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొంపెల్లి యాదయ్య, బండారు కృష్ణయ్య, చెరుకు యాదగిరి, ముక్కాముల శేఖర్, మర్రి రాజు, మిట్టపల్లి శివశంకర్ ఉన్నారు.

చండూరు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని చండూరు మున్సిపల్ చైర్మన్ అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా గట్టుప్పల్‌లో కూడా ఆ పార్టీ నాయకులు మాజీ ప్రధానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దోటి వెంకటేష్, కోడి శ్రీనివాసులు, మంచుకొండ సంజయ్, మల్లేష్, సపిడి రాములు, రాంమూర్తి, దశరథ, జనార్దన్, మారయ్య, పన్నాల లింగయ్య, శేఖర్, రాజు, అహ్మద్, కృష్ణ, నామని జగన్నాథం, రావుల రమేష్, బుచ్చయ్య, భీమగోని మల్లేష్, చెరుపల్లి అంజనేయులు, పగిళ్ల యాదయ్య, సత్తయ్య, పెద్దగొని రాఘవేంద్ర పాల్గొన్నారు.

నకిరేకల్(శాలిగౌరారం) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం శాలిగౌరారం మండలం కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు.ఆయన చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు గూని వెంకటయ్య, చామల మహిందర్‌రెడ్డి, బండపల్లి కోమరయ్య,చింత ధనుంజయ్య, షేక్ ఇబ్రహీం, వేముల గోపీనాథ్, బొడ్డు నగేష్, చెరుకు జాని, తాందారి సత్తయ్య, కూతాటి సోమయ్య, కంది సైదులు, శ్రీరామదాస్ రాజు పాల్గొన్నారు.

మునుగోడు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, డీసీసీ కార్యదర్శి వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భీమనపల్లి సైదులు, బూడిద లింగయ్య యాదవ్, జాల వెంకన్న, పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి యాదయ్య గౌడ్, మిర్యాల వెంకన్న, బోయపర్తి లింగయ్య, ఎండీ అన్వర్, సాగర్ల లింగస్వామి, జంగిలి నాగరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కట్టంగూర్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిట్యాల: వెలిమినేడులో మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చండూరు : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునుగోడులో..



శాలిగౌరారం : నివాళులర్పిస్తున్న మార్కెట్ చైర్మన్ పాదురు శంకర్‌రెడ్డి తదితరులు

నిరంతరాయంగా విద్యుత్ వెలుగులు

- ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని గూడపూర్ గ్రామస్తుల వినతి

మునుగోడు: మండలంలోని గూడపూర్ గ్రామం కొత్త కాలనీలో వీధిలైట్లు ఉదయం, రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయి. ఏడాది కాలంగా ఉదయం, రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. కొన్ని స్తంభాలపై లైట్లు కాలిపోవడంతోపాటు పంచాయతీకి అధికంగా విద్యుత్ బిల్లు వస్తోంది. వీధి లైట్లను ఉదయం సమయంలో ఆఫ్ చేయాలని అనేకమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వీధి లైట్లకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గూడపూర్‌లో ఉదయం వెలుగుతున్న వీధి లైటు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

చౌటుప్పల్ రూరల్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ యాదగిరి సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలు,సైబర్ నేరాలపై మండలంలోని రెడ్డిబావి, పంతంగి గ్రామాల్లో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆర్థిక స్థోమత ఉన్న వారు ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.